తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
బుధవారం
03 ఏప్రిల్ 2024
పేజీలు : 08





## పోలింగ్ పకడ్బందీగా
# నిర్వహించాలి..!

- పీవో, ఏపీవోలకు శిక్షణా కార్యక్రమం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 02 (జనం సాక్షి)**

పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. తార డిగ్రీ కళాశాలలో సంగారెడ్డి జిల్లా లోని నియోజకవర్గం వారిగా పీవో, ఏపీవోలకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. మంగళవారం తార ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో జరిగిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. 5లో..

## అగ్ని ప్రమాదం
# దురదృష్టకరం

- విచారణ చేపట్టాం
- రిపోర్టు ఆధారంగా చర్యలు చేపడతాం
- గన్ని బ్యాగుల ఇబ్బంది లేకుండా చూసాం
- ఇతర జిల్లాల నుంచి తెప్పించి రైతులకు అందజేస్తాం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 02 (జనం సాక్షి)**

పెబ్బేర్ వ్యవసాయ మార్కెట్ గోదాంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు.ప్రమాదం జరిగిందని విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులు అందరినీ అప్రమత్తం చేశారు.మంగళవారం ఉదయం ఆయన మార్కెట్ యార్డును సందర్శించి పరిశీలించారు. మార్కెట్ యార్డులో దగ్దమైన గన్ని బ్యాగులను. వరి ధాన్యం బస్తాలను ఆయన పరిశీలించారు.

మిగతా5లో

## నియోజక వర్గ
## ప్రజలకు అండగా
# ఉంటా..!

మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల ఏప్రిల్ 2 (జనం సాక్షి).**

కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పురావస్తు పర్యాటక మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సమస్యలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యాన్ని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వపరంగా వారి కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు.



## పంట నష్టపోయిన రైతులకు
# నష్టపరిహారం చెల్లించాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ , దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి లు మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని అనేక గ్రామాల్లో చేతికొచ్చే దశలో పంటలకు నీరు అందక ఎండిపోయి రైతులు నష్టపోయారని, గ్రామాల వారిగా పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్ట పరిహారం ప్రభుత్వం నుండి ఇప్పించేలా వారు కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. వరితో పాటు వివిధ పంటలకు మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని ఖరీఫ్ నుండి ఈ బోనస్ చెల్లింపులను అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ మాట తప్పిందని, యాసంగి పంటలకు బోనస్ చెల్లించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. 5లో

## ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం

సీఐ శ్రీను



**బెజ్జంకి, ఏప్రిల్ 2, (జనం సాక్షి):**

మండల కేంద్రంలో లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను,ఎస్ఐ కృష్ణారెడ్డి మండలంలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి గ్రామ ప్రజలకు యువకులకు ఓటు హక్కు విలువ, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. 5లో..

# రైతుల పేరిట రాజకీయాలు చేస్తున్న కేసీఆర్

- కెసిఆర్ అవినీతి పాలన బట్టబయలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా రంజక పాలన అందిస్తున్నారు
- వడ్వాట్ మాజీ సర్పంచ్ జి.రవీందర్



మక్తల్, ఏప్రిల్ 2 (జనం సాక్షి)

ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రత ఉండటం వల్ల నీరు సరిపోక వర్షాలు కురవక పంట నష్టం జరిగితే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయం చేయడం సిగ్గుచేటని, కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో అవినీతి అంతా బట్ట బయలు అవుతుండడం తోటి తట్టుకోలేక నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అధికారంలో ఉన్న 10 సంవత్సరాలపాటు రైతులను పట్టించుకోని కెసి ఆర్ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నాడని, పట్టమని వంద రోజులు గడిచిన తమ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్వాట్ గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీఠం వేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లర్లు కుంగిపోయి ఉనికికే ప్రమాదం ఏర్పడిందని ఈ పాపం గత ప్రభుత్వానిది కాదా అని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి మార్చ్ మాసాలలో వినియోగించిన కరెంటు కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంటు కొనుగోలు చేసి మరి సరఫరా చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కొరతలు లేవని టిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, వీటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్నగర్ లోకసభ స్థానం నుండి వంశీచంద్ర రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయం అని రవీందర్ అన్నారు.

## రైతు నేస్తంపై వీడియో కాన్ఫరెన్స్



మల్దకల్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11:45 నిమిషాల వరకు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్నటువంటి రైతు నేస్తం భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్ దృశ్యశ్రవణ విధానం ద్వారా అవగాహన కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు కలిగిన రైతు వేదికల నుండి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నందు సమీకృత పోషక నిర్వహణ గురించి పూర్తి వివరాలు అవగాహనగురించి డాక్టర్.ఏ మాధవి స్వీట్ కుకుంబర్ సాగు గురించి రైతు డి.రామచంద్ర రెడ్డి వివరించారు. అనంతరం రైతులకు శాస్త్రవేత్తలకు పైన పేర్కొన్నటువంటి అంశాలపై ముఖాముఖి చర్చ సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రైతువేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిఏఓ గోవింద్ నాయక్, ఏడిఏసంగీత లక్ష్మి, ఏఈఓలు వీక్షించారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి

టేక్మాల్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)

టేక్మాల్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పులమాల వేసి ఆ మహానీయుడిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆనాటి మొగలాయి పాలకులకు వారి తాబేదారులైనా దొరల, జాగీర్దార్ల దుర్మార్గాలకు, దాష్టికాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేసి, బహుజన రాజ్యస్థాపన చేసిన మహా దిశాలి సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ప్రజలచే నీరాజనాలు అందుకొన్న గొప్ప సామాజిక సంస్కరణ, వీరాది వీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మనోహర్ గౌడ్, నగేష్ గౌడ్, శివ గౌడ్, మల్లేష్ గౌడ్, భూమా గౌడ్, రమేష్ గౌడ్, మురళి గౌడ్,మహేందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## టీవైజెఎఫ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీగా షేక్ మహబూబ్ నియామకం

సదాశివపేట ఏప్రిల్ 2 (జనం సాక్షి):

టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేంద్ర రావు ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి భారత రత్న అవార్డు గ్రహీత స్వర్గీయ పివి నరసింహారావు తనయుడు టీవైజెఎఫ్ రాష్ట్ర ఛాంబర్ కమిటీ చైర్మన్ పివి ప్రభాకర్ రావు చేతులమీదగా షేక్ మై బుక్ రాష్ట్ర సెక్రటరీగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ టీ, వెంకటేశం, మెదక్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ చారి, ఉపాధ్యక్షులు వంకం సురేష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మండపాటి రాజశేఖర్, పాపన్నపేట్ అధ్యక్షుడు కృష్ణ, సంగమేశ్వర్, పటాన్చెరువు టౌన్ ప్రెసిడెంట్ హరీష్ రెడ్డి, శ్రీకాంత్, సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, జహీరాబాద్ టౌన్ ప్రెసిడెంట్ జానారెడ్డి, వై ప్రెసిడెంట్ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ కళామంచ్-సింగిడి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం



- ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివశంకర్ గౌడ్
- రాష్ట్రీయ కళామంచ్ సింగిడి-2024 పోస్టర్ ఆవిష్కరణ

నాగర్ కర్నూల్ బ్యూరో ఏప్రిల్ 02 (జనం సాక్షి)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 20,21 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా రాష్ట్రీయ కళామంచ్ సింగిడి-2024 పేరుతో సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివశంకర్ గౌడ్ తెలిపారు. ఎబివిపి నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఇందుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శివ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న కళను ప్రపంచానికి పరిచయం చేసేందుకు రాష్ట్రీయ కళామంచ్ సింగిడి -2024 పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా ఈ కార్యక్రమంలో విద్యార్థి కళాకారులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు వినోద్, దిలీప్, అభిలాష్, నర్సింహ, కార్యదర్శి సుజాత, సునీత, పుష్ప, శివరాజలి, సాయి కృష్ణ, కార్తీక్, అశోక్, అశ్రిత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం రైతులకు పంటనష్టం, వరి ధాన్యం కొనుగోలుపై బోనస్ చెల్లించాలి

### బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆడిసినల్ కలెక్టర్కు వినతి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 02 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతులకు పంటనష్టం ,ధాన్యం కొనుగోలుపై 500బోనస్ ఇవ్వాలని జిల్లా బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి అడిషనల్ కలెక్టర్కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు ,పి.రమేష్ గౌడ్ మాణిక్యం, నందిమల్ల అశోక్, విజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కరువు తీసుకొచ్చిందని 100రోజులలో 15లక్షల ఏకరాలలో పంటనష్టం జరిగి 200మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏకారానికి పంటనష్టం క్రింద 25000వేల రూపాయలు, ధాన్యం కొనుగోలుపై 500బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి నాయకులు తిరుపతయ్య,రవిప్రకాష్ రెడ్డి, జాత్యనాయక్, దేవర్ల నరసింహ, రఘువర్ధన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, ధర్మానాయక్, రంగారెడ్డి, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, నాగన్న యాదవ్, కంచె రవి, సయ్యద్. జమీల్, సూర్య వంశం. గిరి, జోహేబ్, యస్.గోపాల్, సునీల్ వాల్మీకి, ఖాదర్స, శంకర్, లోకాజి, మోహన్ యాదవ్, కొమ్ము శ్రీను, మర్రికుంట శ్రీను, తోట శ్రీను పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంపై విద్యార్థులకు అవగాహన



మఖ్తల్ ఏప్రిల్ 02 (జనంసాక్షి)

నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 30 గ్రామాల్లో మంగళవారం విద్యార్థులకు జాతీయ అయోడిన్ లోప రుగ్మత నియంత్రణ కార్యక్రమం (నేషనల్ అయోడిన్ డిఫిషియన్సీ డిజార్డర్ కంట్రోల్ ప్రోగ్రాం) నిర్వహించారు. మఖ్తల్ మండలం నుంచి సంగంబండ, చందాపూర్, కర్ని, ముస్లాయిపల్లి పాఠశాలలను ఎంపిక చేసి విద్యార్థులకు సాల్ట్ (అయోడిన్) టెస్ట్, యూరిన్ టెస్ట్ లు నిర్వహించారు. డీఎంహెచ్ వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి కర్ని, చందా పూర్, ముస్లాయిపల్లి గ్రామాల్లో కార్యక్రమంను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ..శాంపిళ్లను హైదరాబాద్కు పంపించామని, అయోడిన్ శాతం తక్కువగా ఉన్న వారికి అయోడిన్ ఉప్పును వాడాలని సూచించినట్లు తెలిపారు. అయోడిన్ లోపం కారణంగా గాయ్ టర్, మానసికంగా శారీరకంగా ఎదుగుదల లోపం ఉంటుందని, అయోడిన్ సరైన మోతాదులో తీసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కర్ని డాక్టర్ తిరుపతి, చందాపూర్ డాక్టర్ వినోద్ కుమార్ గౌడ్, ముస్లాయిపల్లి డాక్టర్ హబీబ్, ఏఎన్ ఎం పద్మావతి, స్కూల్ హెచ్ఎం విశాల, తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు గెలుపు ఖాయం

చిన్నశంకరంపేట ఏప్రిల్ 2 (జనం సాక్షి)

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తిగల రామచంద్రం చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.



# నాటు సారా బట్టిలపై ఎక్సైజ్ పోలీసుల సంయుక్త దాడులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కోస్గి,మద్దూరు మండలాల్లోని తాండాల్లో నాటు సారా బట్టీలపై మంగళవారం పోలీసులు,ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మద్దూరు మండలంలో లోక్ సభ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించడానికి మరియు ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించడనికి శాంతి భద్రతలు పరిరక్షించే క్రమంలో డిఎస్పి లింగయ్య పర్యవేక్షణలో, కోస్గి సిఐ సోమ నర్సయ్య ఆధ్వర్యంలో మద్దూర్, కోస్గి పోలీసులు, కోస్గి ఎక్సైజ్ పోలీసులు, టాస్క్ ఫోర్స్, స్పెషల్ పార్టీ పోలీసులు సంయుక్తంగా పల్లే గడ్డ తాండలో మేడికుంట తండాలలో మరియు పరిసర



పొలాలలో మూకుమ్మడిగా దాడులు నిర్వహించి సుమారు 1125 లీటర్ల బెల్లం పానకం, 8 లీటర్ల సరాయి లభ్యమైందని వీటి విలువ సుమారు లక్షల 15 వేల రూపాయలు ఉంటుందని వాటిని పట్టుకుని ధ్వంసం చేయడం జరిగిందని మద్దూర్ ఎస్సై రామ్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మద్దూరు మండలంలోని వివిధ గ్రామాలలో అనుమతులు లేకుండా సారాయి తయారుచేసిన లేదా అందుకు ప్రోత్సహించిన, లైసెన్స్ లేకుండా మద్యం విక్రయించిన, నిల్వ ఉంచిన, ఇతరులకు సరఫరా చేసిన అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరం అయితే పిడి ఆక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరగడానికి మండల ప్రజలు సహకరించాలని ఎస్సై గారు తెలిపారు. ఈ దాడులలో కోస్గి ఎస్సై 2 నరేష్, ఎస్ఐ 2శ్యాంసుందర్, ఎక్సైజ్ పోలీసులు, టాస్కోర్స్, స్పెషల్ పార్టీ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.



## గజగట్లపల్లిలో పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణోత్సవం

**చిన్నశంకరంపేట ఏప్రిల్ 2 (జనం సాక్షి)**
చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం గణపతి పూజ, సరస్వతి పూజ, పెద్దమ్మ దేవతకు అర్చన, పుణ్యా వచనం, రక్షాబంధనం,మృత్ సంగ్రహణ, అంకురారోపణ, హెూమం, ఓడి బియ్యం, వంటి కార్యక్రమాలు జరిగాయి తదనంతరం నైవేద్యం,పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో గజగట్లపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## లక్ష్మీపూర్ పాఠశాలలో ఆకట్టుకున్న విద్యార్థుల స్వపరిపాలన

**నారాయణపేట మండలం(జనం సాక్షి):** పేట మండలం లక్ష్మీ పూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు నిర్వహించిన 'స్వయం పరిపాలన విశేషంగా ఆకట్టుకుంది. ఉదయం నుండి ప్రతి తరగతి గదిలో ఉపాధ్యాయులైన విద్యార్థులు పాఠాలను చక్కగా బోధించారు. తమ విద్యార్థులు పోషించిన పాత్రలను పాఠశాలలో నిర్వహించన కార్యక్రమాలను వీక్షించి గ్రామ ప్రజలు తల్లిదండ్రులు ఆనందించారు. స్వయం పరిపాలన దినోత్సవ" సందర్భంగా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా బిందు, జిల్లా కలెక్టర్‌గా శివారెడ్డి, జిల్లా విద్యాధికారిగా నవీన్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా పూజ, పవిత్ర, ప్రనీత, కావేరి, శిరీష, బీరమ్మ, మహేష్, వెంకటేష్, శివ శంకర్ ఇతర విద్యార్థిని, విద్యార్థులు పాత్రలు పోషించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్లు, పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి జనార్దన్ రెడ్డిలతో పాటు ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, సంధ్య, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాధి నిర్ధారణ పరీక్ష వైద్య శిబిరం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
పట్టణంలోని ప్రభుత్వఎయిడెడ్ దయానంద్ విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం (ఎన్ఐడిడిసిపి) జాతీయ అయోడిన్ లోపం, విద్యార్థులలో గాయిటర్ వ్యాధి నిర్ధారణ, పరీక్ష వైద్య శిభిరం నిర్వహించారు. ఆ పాఠశాలలో 6 సంవత్సరాల నుండి 12 సంబీ గల విద్యార్థిని విద్యార్థులలకు వారీ ఇంటి నుంచి వారు రోజూ వాడుకునే ఉప్పును తెప్పించి పరీక్షించి 45 మంది బాలికలు,మరో 45 మంది బాలురకు వారి కంఠములో గాయిటర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ప్రతి 10మంది విద్యార్థుల మూత్రాన్ని సేకరించి పరీక్ష నిమిత్తం లాబొరేటరీకీ పంపించారు. ఈ సందర్భంగా యూపిహెచ్‌సి వైద్యాధికారి నరసింహారావు సగరి నిత్య జీవితంలో



ఉప్పు ప్రాముఖ్యత అందులోని అయోడిన్ అనే పదార్థం విశిష్టత గురించి మనుషులలో గాయిటర్ వ్యాధి లక్షణాలు, లాభ నష్టాల గురించి సంక్షిప్తంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపద్యాయులు కే. నారాయణ, ఉపాధ్యాయ బృంధం, ఏఎన్ఎంలు పుష్ప, సరస్వతి, రామేశ్వరి, పుష్ప లత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక మాతా అభిషేకం

**కొల్చారం ఏప్రిల్ 02 (జనం సాక్షి)**
అమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని గౌడ సంఘం సభ్యులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 14వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘంచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన



కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, పాపగౌడ్, సుధాకర్ గౌడ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎండిన పంటలకు ఒక ఎకరాకు రూ. 25 వేలు నష్టపరిహారం, పంటలకు నీళ్ళు ఇవ్వాలని డిమాండ్



**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 02(జనం సాక్షి):**
పంటలకు ఇస్తామన్న బోనస్ యాసంగి పంటలకు ఇచ్చి కొనుగోలు చేయాలి. వడగళ్ళు, ఎండిన పంటలకు ఎకరాకు రూ. 25 వేల నష్ట పరిహారం ఇవ్వాలి. నీళ్ళు ఉండగా ఇవ్వకపోవడం తో పంటలు ఎండగడుతున్నారు. రైతన్నలకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వండి. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నా లేకున్నా మేమేప్పుడు రైతుల పక్షమే. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలి. అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది. కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరా కూడా ఎండలే, కాంగ్రెస్ వచ్చాకే పంటలు ఎండుతు న్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ బోగస్ మాటలు మాట్లా డుతున్నారు. రైతులను ఆదు కోవడంలో విఫ లం అయ్యాడు. తక్షణమే రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలి. కాంగ్రెస్ వ చ్చాక నీళ్ళు తగ్గి రై తుల్లో కన్నీళ్లు పెరిగినయి. దా దాపు 200 మం ది రైతులు ఆత్మహత్యలు చేసుకు న్నారు. విపక్ష నాయకుల ఇళ్లలోకి వెళ్లి పార్టీలో చేర్చుకునే శ్రద్ద రైతులకు నీళ్ళు ఇవ్వడంలో లేదు. ఇప్పటికైన ప్రభుత్వం రాజకీయాలు మాని రైతులను ఆదుకోవాలి.

## డాక్టర్ అయిన గిరిజన బిడ్డ

### అభినందించిన సేవాలాల్ జిల్లా కార్యదర్శి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
సంత్ సేవాలాల్‌ను ఆదర్శం చేసుకుని గిరిజనులు విద్యావంతులు కావాలన్న పిలుపును అందిపుచ్చుకుని



నారాయణ పేట జిల్లా నారాయణపేట మండలం బోయిన్ పల్లి తాండకు చెందిన ఎన్.సురేందర్ నాయక్ పట్టుదలతో చదివి డాక్టర్ అయ్యా డు. కర్ణాటక రాయిచుర్ నవోదయ మెడికల్ కాలేజీలో డెంటల్ సర్జన్ బిడిఎస్ ఉత్తీర్ణులై డాక్టర్ పట్టా పొందాడు. ఇంట్లో చదువు కున్న వారు పెద్దగా లేకపోయినా ఎలాగైనా డాక్టర్ కావాలన్న తలంపుతో చదివానని సురేందర్ నాయక్ తెలిపారు. కాగ తన సోదరుడు రాజేందర్ నాయక్ సివిల్స్‌కు సిద్ధం అవుతున్నాడని తెలిపారు. కాగా డాక్టర్ అయిన సురేందర్ నాయక్ ను జిల్లా సేవాలాల్ కార్యదర్శి బోయిన్ పల్లి రవినాయక్ మిఠాయి తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా రావినాయక్ మాట్లాడుతు సురేందర్ నాయక్‌ను ఆదర్శంగా తీసుకోని గిరిజన బిడ్డలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి ఏప్రిల్ 2(జనం సాక్షి)**
కల్వకుర్తి మండలంలోని పంజూగుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వర్షపాకుల రమేష్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రోజున పంజుగుల గ్రామానికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా గుండురు మాజీ సర్పంచ్ గోరటి వెంకటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వెంకటయ్య గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, డిసిసి నాయకులు గోవిందు, కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాబోతూ అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, నరేందర్ గౌడ్, కల్వకుర్తి, మద్దుల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు, దళపతి గౌడ్, మల్లేష్ నాయక్, గొడుగు మల్లయ్య, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అవ గణేష్, శేఖర్, శివ గౌడ్, శ్రీను నాయక్, పాండు, ఇమ్రాన్ బాబా,



అభినవ్ రెడ్డి, కొండల్ రెడ్డి, కాకీ శివ, మహేష్ నాయక్, రాహుల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు, వ్యవసాయదారులు కోసం తైబజార్ పన్ను ఉపశమనం కల్పించాలి

**తూప్రాన్ ఏప్రిల్ 2(జనం సాక్షి):**

వ్యవసాయదారులు పండించిన కూరగాయలు కూరగాయదారులకు తైబజార్ పన్ను భారాన్ని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి లేఖ రాసినట్లు తూప్రాన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు శ్రీనివాస్ చారి తెలిపారు. తూప్రాన్ మున్సిపాలిటీలో వ్యవసాయదారులు మరియు చిన్న వ్యాపారులు వారి జీవనోపాధిపై తైబజార్ పన్నుల భారం గురించి ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యను మీ దృష్టికి తీసుకురావడానికి వినతి పత్రం రాస్తున్నట్లు తెలిపారు కూరగాయలు పండించే వారిపై తైబజార్ పన్ను భారాన్ని తొలగించాలని మరియు వారి జీవనోపాధిని కొనసాగించడానికి ఈ కూరగాయలను తలపై మోస్తూ విక్రయించేవారికి మరిన్ని రాయితీలను కల్పించాలని మేము మిమ్మల్ని కోరుతున్నాము. కూరగాయలు పండించే వ్యవసాయదారులు ఆహార భద్రతను నిర్ధారించడంలో మరియు మన సమాజాలకు అవసరమైన పోషకాహారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. అయినప్పటికీ, వారు తరచుగా అనూహ్య వాతావరణ పరిస్థితులు, హెచ్చుతగ్గుల




మార్కెట్ ధరలు మరియు పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులతో సహా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్లకు అదనంగా పన్నులు విధించడం, తైబజార్ వసూలు చేయడం వల్ల ఈ రైతులపై ఆర్థిక ఒత్తిడిని మరింత తీవ్రతరం చేస్తుంది, వీరిలో చాలా మంది ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాలకు చెందినవారనే విషయం మీకు తెలియంది కాదు. ఇంకా, తమ జీవనోపాధి కోసం కూరగాయల అమ్మకంపై ఆధారపడిన చిన్న వ్యాపారులు కూడా గణనీయమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ విక్రేతలు తరచూ అతి తక్కువ లాభాలతో పనిచేస్తారు. ఏదైనా అదనపు పన్ను భారం నేరుగా తమను మరియు వారి కుటుంబాలను నిలబెట్టుకునే వారి సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వారి అమ్మకాలపై పన్నులను తీసివేయడం వల్ల వారి ఆర్థిక భారం తగ్గడమే కాకుండా మన జిల్లాలో అలాగే మా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక వ్యవస్థాపకత మరియు ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుంది. వినియోగదారులందరికీ తక్కువ ధరలకే కూరగాయలు అందే అవకాశాలు పెరుగుతాయి. అంతేకాకుండా, వ్యవసాయదారులు మరియు చిన్న వ్యాపారులకు తైబజార్ పన్ను ఉపశమనాన్ని అందించడం, సమగ్రమైన మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంలో మన ప్రభుత్వ నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. వ్యవసాయం మరియు చిన్న-తరహా వాణిజ్యంలో నిమగ్నమై ఉన్నవారికి మద్దతు ఇవ్వడం ద్వారా, మనందరం అట్టడుగు వర్గాలను చేయూత ఇవ్వడం ద్వారా పేదరికాన్ని తగ్గించవచ్చు. ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనే స్థితిని పెంపొందించవచ్చు. ఆత్మహత్యలను నివారించగలం. టై బజార్ ఉపశమనం గురించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు.



## ఆధారాలు లేని 70 వేలు సీజ్

**తూప్రాన్ ఏప్రిల్ 2(జనం సాక్షి)**

డబ్బులకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న డేబ్బయి వేల రూపాయల నగదు పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల కోడ్ దృష్టిలో పెట్టుకొని కల్లకల్ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద మంగళవారం నాడు సిరిసిల్ల జిల్లాకు చెందిన నరేష్ 70 వేల నగదు తీసుకుని వెళ్తుండగా సరయిన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసి సిద్దిపేట కార్యాలయానికి తరలించినట్టు తెలిపారు.

# వెటర్నరి లైవ్ స్టాక్ ఆఫీసర్ వెంకటేశ్వర్లుల ఘనంగా పదవి విరమణ వీడ్కోలు



**గద్వాల నడిగడ్డ, మార్చి 2 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా పశువైద్యశాఖ జిల్లా కార్యాలయంలో మంగళవారం మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో పశువైద్యశాలలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు పదవి విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యశాల ఎడి డాక్టర్ యు.ఆర్.రమేష్ సభాధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి టిఎన్జీఓ నాయకులు భీమన్న,బీజాపూర్ ఆనంద్, నాగార్జున గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమేనని అన్నారు. వెంకటేశ్వరులు నలభై సంవత్సరాల పాటు విధులపరంగా పనిచేసి పలువురి మన్ననలు పొందారు.వివిధ గ్రామాలలో పశు వైద్యసేవాలు అందించి రైతుల మనసులో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. పదవి విరమణ అనంతరం వారి జీవిత కాలంలో వారి ఆయురారోగ్యం పట్ల శేష జీవితం గడిపేందుకు భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నారు. అనంతరము పశువైద్య శాఖ అధికారులు, సిబ్బంది ,బంధుమిత్రులు కే. వెంకటేశ్వర్లు అతని సతీమణ సత్యవతి నీ ఘనముగా శాలువలు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏడీలు వెంకటనారాయణ, జ్ఞానశేఖర్, శ్రీనివాసులు, సూపర్డెంట్ యాకోబు, సీనియర్ పాత్రికేయులు పెద్ద ఇస్మాయిల్, తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగ సంఘ నాయకులు బంగి కృష్ణుడు, డాక్టర్లు శంకరయ్య, శిరీష, వినయ్ కుమార్, యామిని సాయి, స్వరూప రాణి, పుష్పలత, జెవివోలు, ఎల్ఎస్ఎలు, రిటైర్డ్ ఎంఇఓ స్వామి, పశువైద్యశాల సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## వాసవి మా ఇల్లు ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి సరఫరా ప్రారంభం

**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 02 (జనం సాక్షి)**

వాసవి మా ఇల్లు సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచితం మంచినీటి సరఫరాను శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి మంగళవారం ప్రారంభించారు. సిద్ధాంతి మాట్లాడుతూ వేసవిలో నేటి దానం చేయడం అభినందనీయమని చెప్పారు. వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంతకృష్ణ మాట్లాడుతూ 100 రోజులపాటు సంగారెడ్డి పట్టణంలోని 38 వార్డులలో ఉచితంగా మంచినీటి సరఫరాను చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పాంపాటి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, సభ్యులు నామ శ్రీనివాస్, చందా శ్రీధర్, విట్టల్ దాస్, ఆమేటి మహేందర్, భైరవ ప్రసాద్, గుండ్లపల్లి నరేష్ కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సత్కారం

**మఖ్తల్ ఏప్రిల్ 02 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన కల్వ సుజాతను నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ ఆర్యవైశ్య మహసభ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, కోశాధికారి అగ్లర్ రేఖ ఆధ్వర్యంలో మఖ్తల్ సభ్యులందరూ కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ... ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం సభ్యులు వద్వాట్ సుజాత, లంకాల సుజాత, స్వప్న, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నాన్న సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 02 (జనం సాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్. జీ. చిన్నారెడ్డి. సమక్షంలో బీజేపీ, ఇతర పార్టీల రాజకీయ నాయకులు కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జిల్లా బిజెపి దళిత మోర్చా అధ్యక్షుడు ఆగు పోగు కుమార్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు వనపర్తి పట్టణ మోచి సంఘం అధ్యక్షులు,ఇతర పార్టీల నాయకులు ఉన్నారు. ప్రజాక్షేత్రంలో అనుభవం ఉన్న నాయకులు పార్టీలో చేరడం సంతోషకరమైన విషయమని చిన్నారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బి కృష్ణ పరశురాం మాలగుట్ట యాది దాసరాజు భాస్కర్ నాగరాజు రాగి వేణు మాజీ వైస్ ఎంపీపీ చిట్యాల సురేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు దివాకర్ రోహిత్ నరసింహ గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో కుస్తీ పోటీలు

**టేక్మాల్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)**



టేక్మాల్ మండల కేంద్రంలో దుర్గమ్మ, పోచమ్మ ఐదు రోజుల జాతరలో భాగంగా ఆలయ కమిటి సభ్యులు నాల్గవ రోజు కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుండి మల్లయోధులు పాల్గొన్నారు. కుస్తీ పోటీలకు చూడడానికి మండలం లోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం 54 మంది మల్ల యోధులు పాల్గొన్నారు. చివరి కుస్తీ లో మహారాష్ట్రకు చెందిన అభిజిత్ ఉద్గిర్ విజయం సాధించారు 5తులాల వెండి కడియం దక్కించుకున్నారు.



## శ్రీశైల పాదయాత్రికులకు అన్నదానం

**కృష్ణ ఏప్రిల్ 02 (జనం సాక్షి)**

యుగాది పండుగ సందర్భంగా శ్రీశైలానికి పాదయాత్రగా తరలివచ్చే భక్తులకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీశైల మల్లికార్జున సేవ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రం ఇతర రాష్ట్రం నుంచి వచ్చే భక్తులకు ఈనెల 1వ తారీకు నుంచి10వ తారీకు వరకు శ్రీశైలంలోని కైలాసం ద్వారం దగ్గర పది రోజులపాటు నిత్య అన్నదాన కార్యక్రమంతో పాటు వైద్య సేవలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మంగళవారం అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధార్థ రెడ్డి హాజరై భక్తులకు అన్నదానం ప్రసాదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానమే మహా దానంగా భావించి వచ్చే భక్తులకు అన్నదానం చేయడం భక్తిశ్రద్ధలకు సూచికమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ సంతోష్, హిందూపూర్ నరసనగౌడ, విరేష్ జెసిబి, బసవరాజు సాహు కారి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి..**

బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్‌లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్‌పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు అధికారులను ఆదేశించారు. అనంతరం అంబేద్కర్ స్టేడియం లో స్ట్రాంగ్ రూమ్ ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో సంగారెడ్డి వసంత కుమారి, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**మొదటి పేజీ తరువాయి..**

బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అధికారంలో ఉన్నపుడు కరోనా సమయంలో కూడా పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు పంట పెట్టుబడి ఇచ్చామని, పండించిన పంటకి గిట్టుబాటు ధర ఇచ్చి పొలాల నుంచే పంట కొనుగోలు చేసామనీ వారి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు మోసపోయి రైతులు ఓట్లు వేస్తె రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ వారు విమర్శించారు. ఈ ఏడాది మంచి వర్షాలు కురిసినప్పటికీ , నీటి నిల్వ నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే రైతులకు సాగునీరు అందలేదనీ, ఇది వచ్చిన కరువు కాదని, తెచ్చిన కరువని వారు ఎద్దుల చేశారు. సాగునీళ్లు లేక..పంటలు ఎండిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, పంటలను కాపాడుకోవడానికి రైతులు వేలాది రూపాయలు ఖర్చుచేసి ఎన్నిబోర్లు వేసినా ప్రయోజనం లేకుండా పోవడంతోపాటు ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. చెరువులను నింపకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, బోర్లలో నీరు లేక కోతకువచ్చిన పొలాలు పశువులకు మేతగా మారాయన్నారు. కండ్లముందే పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. వేళాపాళాలేని కరెంట్ కోతలు, అర్ధరాత్రి ఇచ్చే కరెంట్‌తో మోటర్లు పెట్టడానికి పోయి రైతులు విద్యుత్ షాకులతో చనిపోతున్నారని, రైతులకు భరోసా ఇచ్చేవాళ్లు లేక మనస్థాపానికి గురై ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 200 కు పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారనీ వారు తెలిపారు . దుక్కులు దున్నే సమయంలో అందాల్సిన పెట్టుబడి సాయం రైతుబంధు పంట కోతకువచ్చే దశ దాకా కూడా పూర్తి కాలేదనీ వారు విమర్శించారు. గత ఏడాది డిసెంబర్ 9 రోజే పూర్తి చేస్తామని చెప్పిన రెండు లక్షల రుణమాఫీని ఎకకాలంలో మాఫీ చేయాలనీ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ప్రభుత్వం అదుకుకపోతే త్వరలోనే రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రైతులతో కలిసి దీక్షక దిగుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, మహబూబ్ నగర్ ఎంపీపీ సుధాశ్రీ, హన్వాడ ఎంపీపీ బాలరాజు, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, కౌన్సిలర్‌లు కట్టరవికిషన్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**మక్తల్ ఏప్రిల్ 02 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని డ్రాగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా మాజీ మత్స్యకార సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే వ్యవస్థాపకులు సలాంబిన్ ఉమర్ జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడికి శాలువలు పూలమాలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో కరాటే వ్యవస్థాపకులు సలాంబిన్ ఉమర్, ఎగ్జామినర్ అమ్రేష్, మాస్టర్ అంజన్ ప్రసాద్, టోర్నమెంట్ ఇంచార్జ్ ఎండి సలీం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించినందుకు మాజీ మత్స్యకార అధ్యక్షులు అందరికీ ధన్యవాదములు తెలిపినారు.



## బూడిదపాడులో ధ్వజస్తంభ ప్రతిష్టలు

**మల్దకల్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)**

మండలం బూడిదపాడు గ్రామంలో వెలిసిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ, శిఖర, బొడ్రాయి ప్రతిష్టలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.



గ్రామస్తులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని 1038 విగ్రహ ప్రతిష్టాపన ఆచార్యులు రమేష్ ఆచారి ఆధ్వర్యంలో వేద పండితులు ప్రసన్న చారి, నరేష్ చారి, ప్రాణేష్, శ్రవన్, హర్ష ఆధ్వర్యంలో వేదమంత్రాలు సారంగా తంత్రసార విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతున్నాయి. మూడు రోజులపాటు జరిగే ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## కట్టిన డీడీలకు వడ్డీతో కలిపి తిరిగి చెల్లించాలి

### జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

గొర్రెల కోసం గతంలో ప్రభుత్వానికి గొల్ల కురుమలు కట్టిన డీడీల మొత్తానికి వడ్డీతో కలిపి తిరిగి గొల్ల కురుమలకు వాపసు ఇవ్వాలని కోరుతూ మహబూబ్ నగర్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం జిల్లా



కలెక్టర్ జి రవి నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. పద్మజా రెడ్డి, పడకుల బాలరాజు, జిల్లా ఉప ద్యక్షులు కృష్ణవర్ధన్ రెడ్డి, కిస్ట నాయక్, పి.సత్యం, జిల్లా కోశాధికారి ఎస్, పాండు రంగారెడ్డి, అచ్చు గట్ల అంజయ్య రాజేందర్రెడ్డి చిన్న వీరయ్య, మజిమున్సి పల్ వైస్ చైర్మన్ కె. రాములు, బుచ్చన్న యాదవ్ ,శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం దురదృష్టకరం

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదం ఆకస్మికంగా సంభవించిందా ఎవరైనా కావాలని చేశారా.. అనే దానిపై పూర్తి విచారణ చేస్తున్నామని విచారణలో కారణాలు వెల్లడైన తర్వాత కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రస్తుతం జరిగే వరి ధాన్యం కొనుగోలు లలో రైతులకు గన్ని బ్యాగుల విషయంలో ఎలాంటి ఆందోళన వద్దని ఉన్నతాధికారులతో మాట్లాడి గన్ని బ్యాగులను ఏర్పాటు చేస్తామని ఆయన సూచించారు. ఇప్పటికే పూర్తిస్థాయిలో తగు చర్యలు చేపట్టామని ఇంకా గోదాంలో మంటలు చెలరేగుతున్నాయని మంటలు పూర్తిగా అదుపులోకి తీసుకునేందుకు నిరంతరాయంగా చర్యలు చేపట్టామన్నారు. గోదాంలో ఉన్న దాన్ని బస్తాలను లారీలలో మరో చోటికి తరలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రైతులు ఎలాంటి అధైర్యపడవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు అక్కమ్మ, అశ్విని సత్యనారాయణ, భాను ప్రకాష్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, సురేందర్ గౌడ్, వెంకటేష్, గంధం రాజశేఖర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రైతు నేస్తం అధికారులకా.. రైతుల కోసమా?

### వ్యవసాయ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం

### రైతు నేస్తానికి స్పందన కరువు

**కొల్చారం ఏప్రిల్ 02 (జనం సాక్షి)**

గ్రామీణ ప్రాంత రైతులకు అధ్విక సాంకేతిక విజ్ఞానం నూతన యజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి మంగళవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇతర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలతో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి కొల్చారం మండలంలో రైతులెవరు హాజరు కావడం లేదు. స్థానిక వ్యవసాయ అధికారులు ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం ఉంటుందని రైతులకు అవగాహన కల్పించడంలో విఫలం చెందడంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ఇస్తున్న రైతు నేస్తం శిక్షణ కార్యక్రమానికి కొల్చారం మండలంలో రైతులు హాజరు కావడం లేదు. కౌడిపల్లి ఏ డి ఏ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ అధికారులు హార్టికల్చర్ అధికారులు మాత్రమే రైతు నేస్తం కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ అధికారి అన్ని గ్రామాలలో ఒకరోజు ముందుగానే చాటింపు కార్యక్రమం నిర్వహించి రైతులు పెద్ద సంఖ్యలో రైతు నేస్తం శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యేలా చూడాల్సిన అవసరం ఉంది.

# ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపినారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేద డయల్ 100 కాల్ చేయాలని అన్నారు. మద్యానికి, డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దని, మీకు నచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు వసతులు కల్పిస్తామని అన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు. ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఏదైనా లింకు పంపిస్తే ఓపెన్ చేయవద్దని ఓపెన్ చేసి డబ్బులు పంపించి మోసపోవద్దని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.